





# ప్రజాజ్యోతి

# మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట

గురువారం 16 అక్టోబర్ 2025 పేజీలు : 10


## నేడు గవర్నర్ రాకకు భారీ బందోబస్తు ఏర్పాట్లు

నేడు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మహబూబ్‌నగర్ జిల్లాకు అధికారిక పర్యటనలో భాగంగా పాలమూరు యూనివర్సిటీ నందు జరగనున్న నాలుగవ స్నాతకోత్సవ కార్యక్రమం ఐడిఓసి కలెక్టర్ కార్యాలయం నందు జరుగుతున్న అధికారిక కార్యక్రమాలలో భాగంగా గవర్నర్ పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు సమీక్షించేందుకు జిల్లా ఎస్పీ బుధవారం నాడు పాలమూరు యూనివర్సిటీ నందు పర్యటన ప్రదేశాన్ని సందర్శించి అంతరం హైటెక్ ఫంక్షన్ హాల్ లొ బందోబస్తు నందు పాల్గొనే పోలీస్ అధికారులకు సిబ్బందికి బ్రీఫింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గవర్నర్ పర్యటన ఎంతో ప్రతిష్ఠాత్మకం.అందువల్ల ప్రతి అధికారికి అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలి. ట్రాఫిక్ నియంత్రణ ప్రజా రాకపోకలు వాహనాల పార్కింగ్. భద్రతా కట్టుదిట్టతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.ఏవైనా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలి అని సిబ్బందికి తెలిపారు.

## బాల బాలికలు హక్కులపై అవగాహన కల్గి ఉండాలి



-డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య

నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 15 ప్రజా జ్యోతి

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీరామ్ఆర్య

## ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్



ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్ సాధించినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయం నుండి వానాకాలం ధాన్యం కొనుగోళ్ల పై వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పౌర సరఫరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

## టపాసుల దుకాణదారులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలి

### జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



నాగర్ కర్నూల్ : అక్టోబర్ 15 ప్రజా జ్యోతి

దీపావళి పండుగ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు,టపాసుల దుకాణదారులకు జిల్లా ఎస్పీ సూచనలు చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా లోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్,అచ్చంపేట, కల్వకుర్తి నాలుగు మున్సిపాలిటీలు ఉన్నాయని, ఈ నాలుగు పట్టణాలలోని మండల్ కేంద్రాలలో దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే టపాసుల దుకాణదారులు విధిగా,అగ్ని మాపక శాఖ,తహసిల్దార్ మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి లైసెన్స్ తీసుకోవాలని, టపాసుల దుకాణదారులు పట్టణాలలో ఎక్కువ సంఖ్యలో దుకాణాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే అట్టి వాటిని ఒకే ప్రదేశంలో ఉండేలా చూసుకోవాలని, దుకాణం ఏర్పాటు చేసుకున్న ప్రదేశంలో విధిగా నీళ్లు,ఇసుక మరియు ఏదైనా సంఘటన జరిగితే ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, దుకాణదారులు వారి యొక్క దుకాణాలను రద్దీ ప్రదేశాలలో, ట్రాఫిక్ ఎక్కువ ఉండే ప్రదేశాల్లో, పెట్రోల్ బంకుల సమీపంలో,విద్యుత్ తీగల కింద ఏర్పాటు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, దుకాణదారులు పోలీస్ అధికారుల సూచనలు పాటించకుండా దుకాణాలు ఏర్పాటు చేసుకొని టపాసులు విక్రయించినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ అధికారుల సూచనలు పాటిస్తూ దీపావళి పండుగను జరుపుకోవాలని,టపాసులు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు వహిస్తూ పిల్లలను పెద్దల సంరక్షణలో టపాసులు కాల్చే విధంగా చర్యలు తీసుకుని దీపావళి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఎస్పీ అన్నారు.

# మత్స్యకారుడి వలలో చిక్కిన అరుదైన చేప

మనిషి వలే దంతాలు కలిగిన రూప్‌చంద్ చేప

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):** మామిళ్ళ బాలస్వామి అనే మత్స్యకారుడు తన పొలం సమీపంలో ఉన్న సంగంబండ గ్రావిటీ కాలువలో చేపల వేట కోసం వేసినటువంటి వలకు ఎర్రటి రంగు ఉన్న అరుదైన చేప కనిపించడంతో మత్స్యకారుడు ఆశ్చర్యపోయాడు. బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణానికి చెందిన మామిళ్ళ బాలస్వామి మత్స్యకారుడు తన పొలం సమీపంలో ఉన్న సంగంబండ గ్రావిటీ కాలువలో వేసినటువంటి వలకు పిరానా చేపల జాతికి దగ్గరి సంబంధం ఉన్న మేప్ప చుట్టు ఎర్రటి రంగు ఉన్న రెడ్-బెల్లిడ్ పాకు లేదా రూప్‌చంద్ అనే చేప చిక్కుకోవడంతో మత్స్యకారులు ఆశ్చర్యపోయారు. ఈ చేప దక్షిణ అమెరికాలోని అమెజాన్ బేసిన్ ప్రాంతానికి చెందినది అని ఇది సర్వభక్షి కానీ,ఇది ఎక్కువగా మొక్కల ఆధారిత ఆహారాన్ని ఇష్టపడుతుంది. పండ్లు, కూరగాయలు,గింజలు వంటివి దీని ఆహారంలో ఉంటాయి. పిరానా జాతికి సంబంధం ఉన్న రెడ్-బెల్లిడ్



పాకు చేపకు నోట్లో మనిషికి వలె దంతాలు ఉండడంతో ఇతర చేపలకు ముప్పు కలిగించే అవకాశం ఉన్నందున, కొన్ని ప్రాంతాలలో జలాశయాలలో దీని పెంపకాన్ని నిషేధించారు. ఈ ప్రాంతంలో మేప్ప చుట్టు ఎర్రటి రంగు గల అరుదైన చేప కనిపించడంతో మత్స్యకార్లు.ప్రజలు ఆసక్తిగా గమనించారు.

# ముగిసిన ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమం

ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్

**దామరగిద్ద అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):**దామరగిద్ద మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్ అన్నారు. అనంతరం శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ ను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో ఉపాధ్యాయులు కోడింగ్ డాటా సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజైన్ థింకింగ్ డిజిటల్ సిటిజెన్షిప్ అనే అంశాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు. ఇక్కడ నేర్చినటువంటి అంశాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించినచో విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ శిక్షణలో దామరగిద్ద నారాయణపేట్ ధన్వాడ మరికల్ నాలుగు మండలాల నుండి 45 మంది ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నారని తెలిపారు. ఇక్కడ నేర్చినటువంటి మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో అంశాలను పాఠశాలల్లో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో




డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ సివి రామన్ సైన్స్ ఫోరం అధ్యక్షులు బీజీ కనకప్ప రాములు రిసోర్స్ పర్సన్ అమృత్ తిప్పన నయుం చంద్రశేఖర్ కోర్స్ డైరెక్టర్ సురేష్ కుమార్ పాఠశాల సిబ్బంది శంబులింగం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

: ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం సంఘం ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షుడు దార భాస్కర్

**మహబూబ్ నగర్ అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని టీపీసీసీ కోఆర్డినేటర్, ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షులు దార భాస్కర్ అన్నారు. జిల్లా కేంద్రంలో టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఉమ్మడి జిల్లా నూతన గౌరవాధ్యక్షుడిగా దార భాస్కర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దార భాస్కర్ మాట్లాడుతూ సంఘం సభ్యులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి అన్ని వేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం దార భాస్కర్ ను సంఘం ప్రతినిధులు



ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రీజినల్ కార్యదర్శి దార సుందర్, నాయకులు చంద్రయ్య, నర్సింహ్మ, కృష్ణ నాయక్, రామన్న, వెంకటయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీ. సి రోడ్ల పేరుతో ఇసుక దోపిడి

? మిగిలిన ఇసుక ఇతర ప్రాంతాలకు తరలింపు....

? పట్టించుకోని రెవెన్యూ, పోలీస్ అధికారులు



**? అడ్డాకుల. అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి )** సిమెంట్ రోడ్ల పేరుతో కొంతమంది అధికార పార్టీ నాయకులు పరిమితికి మించి ఇసుకను రెవెన్యూ అధికారులతో తెప్పించి రోడ్లు పూర్తయిన తర్వాత మిగిలిన ఇసుకను రాత్రి వేళలలో అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అడ్డాకుల మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో ఉపాధి హామీ, ముడా నిధులకు వివిధ గ్రామాలలో సిస్ రోడ్లు ఏర్పాటు చేశారు. దీనికిగాను ఇసుకకు సంబంధించి స్థానిక తహసిల్దార్ విచ్చలవిడిగా ఇసుక పరిమితులు ఇచ్చారు. దీంతో రెచ్చిపోయిన ఇసుక కాంట్రాక్టర్లు సిమెంట్ రోడ్ల పరిమితికి మించిన ఇసుకను డంపు చేశారు. సిమెంట్ రోడ్లు పూర్తయిన తర్వాత మిగిలిన ఇసుకను ఇతర ప్రాంతాలకు అధిక ధరలకు తరలిస్తున్నారు. మహబూబ్నగర్ జిల్లా పరిధి దాటి వనపర్తి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. కందూరు, తిమ్మాపల్లి తండా, గ్రామాలకు సంబంధించి ఇందిరమ్మ ఇండ్లకు పరిమితులు తీసుకొని వనపర్తి జిల్లాలోని ఖిల్లా గణపురం, సోలిపూర్, బలిద్పల్లి, కన్మనూర్, అడ్డాకుల గ్రామాలకు అనుమతులు తీసుకొని, వెల్ టూర్, గట్ల ఖానాపూర్, ప్రాంతాలకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. గ్రామాలలో సొంతంగా ఇల్లు నిర్మించుకునే వారికి దొరకని ఇసుక సిమెంట్ రోడ్ల కాంట్రాక్టర్లతో దొరుకుతుంది. అడ్డాకుల తహసిల్దార్ శేఖర్ ను చరవాణి ద్వారా వివరణ కోరగా ఫోన్ ఎత్తలేదు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి సిసి రోడ్లు పూర్తి అయిన తర్వాత మిగిలిన ఇసుకను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అందజేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉచిత నైపుణ్య శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

: మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్



**మహబూబ్ నగర్ అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణా కేంద్రంలో వివిధ శిక్షణ కోర్సులకు ఇచ్చే ఉచిత నైపుణ్య శిక్షణకు నిరుద్యోగ మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ ఓ ప్రకటనలో తెలిపారు. గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో నిర్వహిస్తున్న ఈ కేంద్రంలో కంప్యూటర్, బ్యూటీషన్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్ తో పాటు స్పోకెన్ ఇంగ్లీష్ లలో నైపుణ్య అంశాలపైన సుశిక్షితులైన శిక్షకుల చేత తర్ఫీదు ఇస్తారని ఆయన చెప్పారు. ఉచితంగా అందించే ఈ కోర్సు మూడు నెలల పాటు కొనసాగుతుంది అని ఆయన చెప్పారు. శిక్షణార్థుల ప్రతిభ ఆధారంగా ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ మహిళా అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పూర్తి వివరాలకు మహబూబ్ నగర్ ఫస్ట్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి

**(ప్రజా జ్యోతి)అక్టోబర్/15/2025** కృష్ణ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మురహరిదొడ్డిలో గుడెబల్లూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ పర్యవేక్షించారు. పర్యవేక్షణలో భాగంగా 4వ తరగతి ఆంగ్లం భోదిస్తున్న తరగతిని చూశారు. టూ లెటర్ వర్డ్స్, త్రీ లెటర్ వర్డ్స్, నేర్పస్తున్న తరగతి గదిని పరిశీలించి, పిల్లలతో ఇంటరాక్ట్ అయి వారితో బోర్డుపై రాసిన పదాలను అడిగి,చదివిపించి సమాధానాలను రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిధంగా టూ లెటర్ వర్డ్స్, త్రీ లెటర్ వర్డ్స్,తో చిన్నచిన్న వాక్యాలను కూడా విద్యార్థులకు నేర్పించాలని తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులతో చర్చించిన అంశాలు: ప్రతి తరగతులలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి.మిడ్ లైన్ పరీక్ష కోసం గోల్ సెట్టింగ్ ఏర్పాటు చేసుకొని విద్యార్థులను సంసిద్ధం చేయాలని సూచించారు. వర్క్ బుక్ లను ప్రతిరోజు చూసి ఏమైనా తప్పులు ఉంటే సరిచేయించాలి. టీచింగ్ డైరీని, పాఠ్య ప్రణాళికను ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తప్పనిసరిగా వ్రాయాలి. తరగతి గది బోధన సమయంలో టీఎల్ ఎమ్ ను ఉపయోగించాలి. అదేవిధంగా



వంటగది, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి వారికి సూచనలు తెలిపారు. ఈ సమావేశంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న ఉపాధ్యాయులు, యం.ఆర్. అజయ్, కుమారి ఆకాంక్ష, పాల్గొన్నారు.

# వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.



మండల విద్యాధికారి నరసింహ.



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల పరిధిలోని ఎంపీపీ ఎస్ కొర్లకుంట, ఎంపీపీ ఎస్ బొల్లారం, ఎంపీపీస్ గాంధీనగర్ బొల్లారం మరియు జడ్.పి.హెచ్.ఎస్ బొల్లారం పాఠశాలలను మండల విద్యాధికారి నరసింహ బుధవారం రోజు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెడ్పిహెచ్ బొల్లారం పాఠశాలల్లో అయితే వెనకబడి ఉన్నారో ఆ సబ్జెక్టు పైన ప్రత్యేక దృష్టి పెట్టి కృషి చేయాలని తేలియాచేసారు,అనంతరం ఉపాధ్యాయులకు తగు సూచనలను ఇచ్చారు.అనంతరం ఎంపీపీస్ బొల్లారం, ఎంపీపీఎస్ గాంధీనగర్ బొల్లారం, కొర్లకుంట ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ కి సంబంధించి తెలుగు, ఆంగ్లం, గణితం లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు అధేవిధంగా విద్యార్థుల యొక్క నిర్మాణాత్మక మూల్యకానం-1 నిర్మాణాత్మక మూల్యకానం-2 కి సంభందించిన ప్రశ్నపత్రాలు పరిశీలించారు. వాటి ఆధారంగ వెంకబడ విద్యార్థుల పై ప్రతీక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అన్నీ పఠశాలలలో విద్యార్థులను సంగ్రనాత్మక మూల్యకనం-1 కి సన్నాధం చేయలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి నాగరాజు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రాధిక, విష్ణు వనిత, పరుశరాముడు, బాలస్వామి, భగవంత్, రాధ, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు

- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**రేవల్లి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)** వనపర్తి జిల్లా రేవల్లి మండలం వడ్డెగేరి కి చెందిన 15 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం గ్రామ నాయకులు వడ్డే శేఖర్, బాల్ రెడ్డి మండల అధ్యక్షుడు పర్వతాలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి పట్టణంలోని తిరుమల హిల్స్ లో గల తన నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని నేడు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంచితనాన్ని చూసి ఆకర్షితులమైన తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్యశీలారెడ్డి, సురేష్ గౌడ్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీజే అబ్దుల్ కలాం135 వ జయంతి ఘనంగా

-ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 15:** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి 135 జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సాతర్ల మాజీ సర్పంచ్ జయచంద్ర రెడ్డి, తిమ్మారెడ్డి, సోమనాద్రి, నారాయణ నాయుడు, నారాయణ యాదవ్, అల్లా బకాష్, అంజి, సాగర్, రాజ్ కుమార్, లింగ రాజు, ఆకుల భాష, పుటాన్ దొడ్డి సత్యం, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పెంట్లవెల్లి ఎం. పి. పి. ఎస్. పాఠశాలను ఆకస్మికంగా మండల విద్యాధికారి విజిట్.



**కొల్లాపూర్ అక్టోబర్ 15 ప్రజాజ్యోతి. పాఠశాలలోజి** అక్కడి విద్యార్థుల పార్ఫామేన్స్ చూడనైనది. ఇంకాకొంత చదువులో వ్రాతాంశలో విద్యార్థులను మెరుగు. పరచాలని, చదవని విద్యార్థులపై ప్రత్యేక ద్రుష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు. విద్యార్థుల నిద్దేశించి క్రమం తప్పకుండ బడికి రావాలని, బాగా చదువుకొని ప్రయోజకులై తల్లి దండ్రుల కలలు సాకారం చెయ్యలని, పరిశుభ్రమైన వాతావరణంలో మీరందరు ఉండాలని సూచించారు. నాణ్యమైన మేడ్డే మిల్ విద్యార్థులకు అందించాలని, వేడి వేడి భోజనం విద్యార్థులకు అందించాలని వంట వారికి సూచించారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**కల్వకుర్తి, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో కొన్ని రోజుల క్రితం 5 మంది అనారోగ్యంతో మృతి చెందారు అదేవిధంగా బైకు ప్రమాదంలో గాయపడ్డ యాదయ్య, విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జనిగల మహేష్ యాదవ్ చనిపోయిన బుడ్డమ్మ , రాజు, పున్నమ్మ ,నరసింహ లకు అదేవిధంగా బైకు యాక్సిడెంట్లో ప్రమాద వశాత్తు కిందపడ్డ యాదయ్య కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు ఓదార్చారు అధైర్య పడొద్దు అండగా ఉంటానన్నారు. వెంటనే వారి కుటుంబాలకు 5000/- రూపాయలు చొప్పున 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అండగా ఉంటానని నా వంతు సహాయ సహకారాలు అందిస్తాం అన్నారు. వారి వెంట మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, చంటి, బిక్షపతి, నవీన్, సాదిక్, రాజేష్, లక్ష్మణ్, మధు, మహేష్, రాకేష్, వినోద్, రమేష్, శ్రీకాంత్, శ్రీధర్, వంశీ, శేఖర్, గ్రామస్తులు గ్రామ పెద్దలు ఉన్నారు.

# అబ్దుల్ కలాం జీవితం నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకం.

**కొల్లాపూర్ అక్టోబర్ 15 ప్రజాజ్యోతి.** పట్టణ కేంద్రంలో గాయత్రి కాలేజీ ఆవరణలోఅబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్. ఆయన జీవితము పేపర్ బాయ్ నుంచి భారత దేశ ప్రెసిడెంట్ గా ఎదిగిన చరిత్ర ఆయనకు ఉన్నది. జీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్న మహానుభావుడు డాక్టర్ అబ్దుల్ కలాం.అత్యంత సామాన్య కుటుంబం నుంచి జీవితాన్ని ప్రారంభించి. భారతదేశ అత్యున్నత రాష్ట్రపతి పదవి చేపట్టడంతో పాటు రక్షణ రంగంలో మిస్సైల్ మెన్‌గా గుర్తింపు పొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నేటి తరం యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని అని గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని హాసిని బిపిడి కళాశాలలో మహాదేవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ తో కలిసి అర్పించారు. సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ. ప్రతిరోజు ఆయన విగ్రహాన్ని చూసినప్పుడల్లా



ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నేటితరం విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి.పెంపొందించుకోవాలని కోరారు. ప్రస్తుత సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాలను తరిమికొట్టాల్సిన గురుతర బాధ్యత విద్యార్థి లోకం పైన ఉందన్నారు. కార్యక్రమంలో. అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను అరికట్టాలి

**బాల్యవివాహల నిర్మూలనకై గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీలు బలోపితం చేయాలి.**

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.మహిళ శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ వనపర్తి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ,తూముకుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి డీసీపీవో రాంబాబు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహల నిషేధ చట్టం-2006 గురించి మరియు బాల్యవివహలు నిర్మూలించాలంటే గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీలు చాలా కీలకం అని వారు అన్నారు . గ్రామంలో ఉన్న బాలల వయస్సు వారిగా జాబితా తయారు చేసుకుని 15 నుండి 18 సంవత్సరాలు వయస్సు ఉన్న బాలలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని అలాగే చాల వరకు పిల్లలు స్కూల్ డ్రాపౌట్ అవుతున్నారని వారు అన్నారు.వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. డ్రాప్ అవుట్ పిల్లలను చదువు ఆపకుండ చదువుకునేలా చెయ్యడం వలన బాల్యవివహాలు అరికట్టవచ్చును అని వారు అన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం అందిస్తున్న సర్వీసులు, బాలలపై లైంగిక వేధింపుల నిరోధ చట్టం 2012, బాలకార్మికులు, స్కూల్ డ్రాపౌట్,ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం-2009,తల్లిదండ్రులు




కోల్పోయిన బాల బాలికలకు స్పాన్సర్షిప్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్న విధానం అలాగే అత్యవసర సమయంలో బాలలకు ఎలాంటి సమస్య ఉన్న సంప్రదించాల్సిన చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098,112,100 కాల్ చేసి తెలుపగలరని వారు అన్నారు. చివరగా ప్రతిజ్ఞ చేసి బాల్యవివాహలకు సంబంధించిన పోస్టర్ రిలీజ్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి నారాయణమ్మ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం నరేందర్, సోషల్ వర్కర్ గ్రామపంచాయితీ కార్యదర్శ ఎండి వహిద్, పాఠశాల ఉపాద్యాయులు కిరణ్ కుమార్, శివరాములు, అంగన్వాడీ టీచర్లు మాధవి,లక్ష్మీ, పారిజాత, ఆశకార్యకర్తలు కుమారి కవిత, రాజేశ్వరి, సుజాత, రాణి, పద్మ మహిళా సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు మరియు కిశోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# కలాం కన్న కలలు సా కారం చేసే బాధ్యత మనందరి పైన ఉంది

**: ఏ ఎం ఒ దుంకుడు శ్రీనివాస్**

**మహబూబ్ నగర్ అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పిల్లలమర్రి జిల్లా సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఆర్.వి.ఎం హాల్, మెట్టుగడ్డ దగ్గర ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలంకరణ చేశారు. ఏ.ఎం.ఒ దుంకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ కలాం కన్న కలలు సా కారం చేసే బాధ్యత మనందరి పైన ఉంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఒ దుంకుడు శ్రీనివాస్ సి ఎం ఓ సుధాకర్ రెడ్డి, కౌకుంట్ల ఎంఈఓ మంజులత, పిల్లలమర్రి జిల్లా సైన్స్ ఫోరమ్ అధ్యక్షులు పద్మావతి,మరియు సాయిబాబా, రేవతి, అరుణమ్మ, శ్రీహరి, సుమన్ మహారాజ్,



రవీందర్ గౌడ్, బషీర్ అహ్మద్, జనార్దన్ రెడ్డి, మల్లప్ప, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.

**బిఆర్ఎస్వి విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు డి శేఖర్.**



**కొల్లాపూర్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి.** పట్టణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల గాంధీ హై స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులకు భోజనాన్ని వడ్డిస్తున్నా బిఆర్ఎస్వి జిల్లా నాయకులు డి శేఖర్ మండల నాయకులు జయరాం. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు తక్షణమే వంట బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పలుసార్లు విద్యార్థుల సమస్యల పైన మొరపెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వము స్పందించడం లేదని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు, విద్యా అధికారులు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా ప్రభుత్వ అధికారులు సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు అజయ్ నితీష్ తరుణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కపాస్ కిసాన్ మొబైల్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలి

**: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్ అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పత్తి కొనుగోళ్ల కు సంబంధించి సీ సీ ఐ కొత్తగా తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ గురించి జిల్లా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కు సంబంధించి వరి ధాన్యం, పత్తి కొనుగోళ్ల మద్దతు ధరలను తెలిపే గోడ ప్రతులను మంగళ వారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోళ్ల లో కొత్త యాప్ విధానాన్ని అమలు చేయడం ద్వారా మిల్లుల వద్ద పత్తి రైతులు నిరీక్షించే పరిస్థితి ఉండదని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకున్న రైతులు వారం రోజుల లోపు ఎప్పుడైనా పత్తిని మిల్లులకు తీసుకెళ్ళి విక్రయించుకోవచ్చని ఆమె చెప్పారు. జిల్లాలో ఈ సారి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వరి ధాన్యం, పత్తి కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి బాలామణి, సివిల్ సప్లై డీ.ఎం. రవి నాయక్, డి.ఎస్.ఓ గంప శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 15ప్రజా జ్యోతి** భారత పదకొండవ రాష్ట్రపతి,ప్రముఖ శాస్త్రవేత్త కీర్తిశేషులు భారతరత్న ఏ.పీ.జే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని బుధవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ విశ్రాంతఉద్యోగుల సంఘం రాధాకృష్ణ భవన్లో ఏ పి జె అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాలలతో ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ అబ్దుల్ కలాం 1931 అక్టోబర్ 15న,తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో ఓ పేద కుటుంబంలో జన్మించారని, చిన్నతనంలో పేపర్ బాయ్ గా పనిచేస్తూ తన విద్యాభ్యాసాన్ని కొనసాగించి అకుంఠిత దీక్ష, కఠోర శ్రమతో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించినారని, నిరంతరం గ్రంథ పఠనంతో పాటు అత్యంత ప్రతిభా పాటవాలతో డి ఆర్ డి ఓ లో,ఇస్రోలో పనిచేసి భారతదేశాన్ని అంతరిక్షంలోకి సాటిలైట్ ను పంపగలిగే సామర్థ్యం ఉన్న దేశాల్లో చేర్చగలిగిన గొప్ప వ్యక్తి అని అగ్ని,పృథ్వీ లాంటి గా ప్రసిద్ధిగాంచి తద్వారా దేశ భద్రతకు అవసరం అయిన క్షిపణి వ్యవస్థ ను సృష్టించిన అద్భుత వ్యక్తి అని , కలలు కనండి వాటిని నిజం చేసుకోండి అని యువతకు స్ఫూర్తిదాయక సందేశాన్ని ఇచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి, మహనీయుడు అని అన్నారు. కలాంకు



పిల్లలమీద గల ప్రేమను, పిల్లలకు అందించిన ప్రోత్సాహాన్ని గుర్తించి చాలా దేశాలు ఆయన పుట్టినరోజును ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా నిర్వహిస్తున్నాయని, అది భారత పౌరులందరికీ గర్వకారణమని తెలిపినారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వెంకటశెట్టి, మండల అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి,కార్యదర్శి యుగంధర్ రెడ్డి, పాండు, వెంకట్ రెడ్డి, పోల శ్రీను ,వీరేశలింగం, వెంకటరాజు, సంజీవ గౌడ్, చెన్నయ్య, కృష్ణయ్య తదితర విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేడు గవర్నర్ రాకకు భారీ బందోబస్తు ఏర్పాట్లు

జిల్లా ఎస్పీ డి. జానకి

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) అక్టోబర్ 15.** నేడు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మహబూబ్‌నగర్ జిల్లాకు అధికారిక పర్యటనలో భాగంగా పాలమూరు యూనివర్సిటీ నందు జరగనున్న నాలుగవ స్నాతకోత్సవ కార్యక్రమం ఐడిఓసి కలెక్టర్ కార్యాలయం నందు జరుగుతున్న అధికారిక కార్యక్రమాలలో భాగంగా గవర్నర్ పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు సమీక్షించేందుకు జిల్లా ఎస్పీ బుధవారం నాడు పాలమూరు యూనివర్సిటీ నందు పర్యటన ప్రదేశాన్ని సందర్శించి అంతరం హైటెక్ ఫంక్షన్ హాల్ లో బందోబస్తు నందు పాల్గొనే పోలీస్ అధికారులకు సిబ్బందికి బ్రీఫింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గవర్నర్ పర్యటన ఎంతో ప్రతిష్ఠాత్మకం.అందువల్ల ప్రతి అధికారికి అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలి. ట్రాఫిక్ నియంత్రణ ప్రజా రాకపోకలు వాహనాల పార్కింగ్. భద్రతా కట్టుదిట్టతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.ఏవైనా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలి అని సిబ్బందికి తెలిపారు.ఈ




కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం.డీఎస్పీ వెంకటేశ్వర్లు డీసీఆర్‌బీ డీఎస్పీ రమణా రెడ్డి.డిటిసి డి.ఎస్.పి గిరిబాబు. స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్. రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య. టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి. వుమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్.డిసిఆర్ బి ఇన్స్పెక్టర్ మగ్దూమ్ అలీ. సిసిఎస్ ఇన్స్పెక్టర్లు రత్నం. పరమేశ్వర్ గౌడ్. ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధ్యహ్న భోజనం నాణ్యతను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్ నగర్ అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) భూత్పూర్ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం భోజన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మధ్యహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. భోజనం చేస్తున్న చిన్నారులతో మాట్లాడి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉండే ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఫుడ్ కమిటీ భోజనం



చేయాలని, దానిని ఎందుకు పాటించడం లేదని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్లో మొత్తం ఎంతమంది టీచర్లు ఉంటారని అడగగా స్కూల్లో మొత్తం 24 మంది టీచర్లు ఉన్నారని తెలిపారు. ప్రతి రోజు మధ్యాహ్న భోజనం చెక్ చేయాలని వారికి సూచించారు. స్కూల్ ఆవరణ మొత్తం శుభ్రంగా ఉంచుకోవాలి కదా ఎక్కడపడితే అక్కడ వాహనాలు అలా పార్కింగ్ చేయడంఏమిటి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కొల్లాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రుషికేష్. మారో ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్ లపై హై కోర్ట్ తీవ్ర ఆగ్రహం.




**కొల్లాపూర్ అక్టోబర్ 15 ప్రజాజ్యోతి.** కొల్లాపూర్ మండలం, మూలచింతలపల్లి గ్రామానికి చెందిన చిరుముని బాలరాజు యాదవ్ అనే వ్యక్తి తేదీ 17-09-2025 పిర్యాదు ఇవ్వడానికి కొల్లాపూర్ పోలీస్ స్టేషన్ కి వెళ్లగా అక్కడ ఉన్న స్టేషన్ హౌస్ అధికారి ఎస్ హ్ ఓ రుషికేశ్ అలాగే మరో ఇద్దరూ కానిస్టేబుల్స్ కనీసం మానవత్వం మరిచి పిర్యాదు ఇవ్వడానికి వెళ్ళిన బాదితున్ని అక్రమంగా నిర్బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగించి తోలు బెల్ట్ అలాగే బూటు కాలుతో లాఠీలతో ఇష్టారీతిన దాడిచేసి హత్యాయత్నం చేయడంతో. న్యాయం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ,తెలంగాణ రాష్ట్ర డీజీపీ అలాగే తెలంగాణ రాష్ట్ర హోమ్ ప్రిన్సిపల్ సెక్రటరీ అనుసరించారు. అయినా వారు స్పందించకపోవడంతో చిరుముని బాలరాజు ప్రాథమిక హక్కుల కు తీవ్రమైన భంగం కలగడంతో న్యాయం చేయాలని కోరుతూ. తెలంగాణ రాష్ట్ర హై కోర్టులో రిట్ పిటిషన్ నెంబర్.31256/2025 దాఖలు చేశారు. ఈరోజు విచారణ జరిపిన న్యాయస్థానం కొల్లాపూర్ పోలీస్ స్టేషన్ %హా×% అలాగే కానిస్టేబుల్ లపై హై కోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేసింది,రెండు వారాల్లోగా 17/09/2025 తేదీన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలీస్ స్టేషన్ సీసీ ఫుటేజ్ భద్రపరిచి పూర్తి విచారణ జరిపి రెండు వారాల్లో హై కోర్టుకు సీసీ ఫుటేజ్ తో పాటు విచారణ నివేదిక సమర్పించాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ని హై కోర్టు ఆదేశించడం జరిగింది.పిటిషనర్ చిరుముని బాలరాజు తరుపున బలంగా వాదనలు వినిపించిన హైకోర్టు న్యాయవాదులు కర్నాటి వెంకట రెడ్డి,మహేష్ మామిండ్ల వాదించారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకా వేయించుకోవాలి

మండల పశు వైద్య అధికారి నరేందర్ యాదవ్.



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) అక్టోబర్ 15.** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల ప్రజలు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకా వేయించుకోవాలని మండల పశు వైద్యాధికారి నరేందర్ యాదవ్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. తేదీ 15 నుండి వచ్చే నెల 14 వరకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకా ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. పశు వైద్య అధికారి వారి సిబ్బంది ప్రతి గ్రామంలో తిరిగి ఆవులకు బర్రెలకు టీకా ఇస్తున్నట్లు వారు తెలిపారు. గ్రామంలోని ప్రజలు పాడి రైతులు సహకరించి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

# సోదరుడు కష్టపడేది ఎవరికోసం... ??

**ఇనాయత్ అలీ నుంచి లక్ష రూపాయలు స్వీకరించిన చికెన్ దుకాణాల వ్యాపారులు**

**జడ్చర్ల, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి** స్థానిక శాసనసభ్యుడు అనిరుద్ రెడ్డి సోదరుడు దుష్యంత్ రెడ్డి చికెన్ వ్యర్థాల టెండరు ఎవరికి దక్కేందుకు కష్టపడుతున్నాడని స్థానిక ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. జడ్చర్ల పట్టణంలో మంగళవారం ఉదయం మున్సిపాలిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సోదరుడు దుష్యంత్ రెడ్డి ఏ అధికారంతో మున్సిపాలిటీ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, సానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, ఒకరిద్దరూ కౌన్సిలర్లు, తమకు నచ్చిన కొందరు షకీల్ బృందం కాంగ్రెస్ నేతలు, చికెన్ వ్యాపారులు శివారెడ్డి బృందంతో మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ లేకుండా, మిగతా కౌన్సిలర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, మీరు ఏ రకమైన అధికారంతో మున్సిపాలిటీ కార్యాలయంలో మీటింగ్ ఏర్పాటు చేశారని స్థానిక ప్రజలు తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. కాగా సోదరుడు దుష్యంత్ రెడ్డి రానున్న స్థానిక ఎన్నికల్లో, మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ఇప్పటినుండే రంగ ప్రవేశం చేసేందుకు ఈ విషయంలో కలగజేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. జడ్చర్ల పట్టణానికి చెందిన కొందరు చోటా లీడర్లు స్థానిక శాసనసభ్యుడు అనిరుద్ రెడ్డికి తెలియకుండా చికెన్ వ్యర్థాల విషయంలో దుష్యంత్ రెడ్డిని ఇన్వాల్వ్మెంట్ చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఇటీవల మహబూబ్నగర్ కు చెందిన ఇనాయత్ అలీ నుండి లక్ష రూపాయల నగదు సొమ్మును జడ్చర్ల చికెన్ సెంటర్ వ్యాపారులు తీసుకున్నట్టు విశ్వాసనీయ సమాచారం. ఏది ఏమైనా పాలనాపరమైన విషయంలో కమిషనర్ లక్ష్మారెడ్డి, చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, పాలకవర్గం సభ్యులు విఫలమయ్యారని జడ్చర్ల పట్టణవాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.



# బాల్యవివాహాల నిర్మూలనకై గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీలు బలోపేతమవ్వాలి

**బాలల పరిరక్షణ విభాగం డిసిపిఓ ఎం రాంబాబు**

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):** బాల్యవివాహల నిర్మూలనకై గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీలు బలోపేతమవ్వాలనీ జిల్లా బాలల పరిరక్షణ విభాగం డిసిపిఓ ఎం రాంబాబు అన్నారు. వీపనగండ్ల మండలం, తూముకుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం మహిళ శిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖలోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం డిసిపిఓ ఎం రాంబాబు మాట్లాడుతూ బాల్యవివాహలు నిర్మూలించాలంటే గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీలు చాలా కీలకమని అన్నారు. గ్రామంలో ఉన్న బాలల వయస్సు వారిగా జాబితా తయారు చేసుకుని 15 నుండి 18 సంవత్సరాలు వయస్సు ఉన్న బాలలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే చాలా వరకు పిల్లలు స్కూల్ డ్రాపౌట్ అవుతుంటారనీ ఇలా కావడం వలన కచ్చితంగా బాల్యవివహలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి వారు చదువు ఆపకుండ చదువుకునేల చెయ్యడం వలన బాల్య వివహావివాహలు అరికట్టవచ్చునని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం అందిస్తున్న సర్వీసులు, బాలలపై లైంగిక వేధింపుల నిరోధ చట్టం 2012, బాలకార్మికులు, స్కూల్ డ్రాపౌట్, ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం–2009, తల్లిదండ్రులు కోల్పోయిన బాల బాలికలకు స్పాన్సర్షిప్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్న విధానం, అత్యవసర సమయంలో బాలలకు ఎలాంటి సమస్య ఉన్న సంప్రదించాల్సిన చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ కల్పించారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి బాల్య వివాహలకు సంబంధించిన పోస్టర్ రిలీజ్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మినారాయనమ్మ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం నరేందర్, సోషల్ వర్కర్ గ్రామపంచాయితీ కార్యదర్శి ఎండి వహిద్, పాఠశాల ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, శివ రాములు, అంగన్వాడీ టీచర్లు మాధవి, జి లక్ష్మీ, ఏ పారిజాత, ఆశ కార్యకర్తలు కుమారి, కవిత, రాజేశ్వరి, సుజాత, రాణి, పద్మ, మహిళా సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.



# నర్వలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి

**నర్వ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లా నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో బుధవారం జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాల ప్రాంగణంలో ఏ పీ జే అబ్దుల్ కలాం గారి జయంతి సందర్భంగ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఎస్ఎంసి చైర్మన్ సంతోషమ్మ గారు మరియు పంచాయతీ సెక్రెటరీ బుచ్చిరెడ్డి సార్ గారు గ్రామస్తులు రఫీ డైరెక్టర్ వెంకటయ్య రెడ్డన్నల అయ్యప్ప రెడ్డి బుక్ కీపర్ అయ్యన్న షేక్ మౌలాలి మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



## వర్కర్ల సమస్యని వెంటనే పరిష్కరించాలి

**బిఆర్ఎస్వి అధ్యక్షుడు దారమోని గణేష్**

**కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థతకు నిదర్శనం**

**రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి**



**కల్వకుర్తి, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆశ్రమ గురుకుల పాఠశాల వంట వర్కర్లు గత కొద్ది నెలలుగా వారికి రావలసిన పెండింగు జీతాల కోసం, వర్కర్ల న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే వర్కర్ల సమస్యను కనీసం తెలుసుకునే ప్రయత్నం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి సర్కారు విఫలం చెందడమే కాకుండా వారి సీనియార్టీ ప్రకారం పెంచి ఇవ్వాల్సిన జీతాలను కూడా తగ్గించి సగం సగం జీతాలను ఇవ్వడంతో సమ్మెబాట పట్టిన వర్కర్లకు మద్దతుగా కల్వకుర్తి బిఆర్ఎస్విమద్దతునిస్తూ, కల్వకుర్తి ఆశ్రమ గురుకుల పాఠశాల విద్యార్థులు రోజు తరగతి గదిలో చదువుకుంటూ, వంటగదిలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులతో కలిసి వంట చేసుకుంటూ, చివరకు తరగతి గదులు వారే శుభ్రం చేసుకునే పరిస్థితి ఈరోజు గురుకుల ఆశ్రమ పాఠశాలలో కాంగ్రెస్ ప్రభుత్వంలో నెలకొన్నదని తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చొరవచూపి వర్కర్ల యొక్క సమస్యను పరిష్కరించడంతోపాటు, విద్యార్థుల యొక్క సమస కల్వకుర్తి ఆశ్రమ పాఠశాలనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో ఉన్నటువంటి కార్మికుల సమస్యలను పరిష్కరించి ఆశ్రమ గురుకుల పాఠశాల విద్యార్థులకు సరైన విద్యని అందే విధంగా ప్రభుత్వం చర్య చూపాలని ఇకనైనా రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యలను తీర్చడంతోపాటు గురుకుల పాఠశాలలో ఆత్మహత్యలు చేసుకుంటున్నటువంటి విద్యార్థులకు మనో ధైర్యంతో పాటు కల్తీ భోజనం తిని అనారోగ్యం పాలవుతున్నటువంటి విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదే విధంగా రాష్ట్రంలోని పెండింగ్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు జీతాలు లేక వారి యొక్క జీవితాలు రోడ్డున పడే పరిస్థితి ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో వేల కోట్ల స్కాలర్షిప్ల పెండింగ్ పడడాన్ని విద్యా వ్యవస్థ పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించడం పాటు పెండింగ్ స్కాలర్షిప్ ని విడుదల చేసి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.నాడు 60 సంవత్సరాల పాలనలో తెలంగాణలో 100కు పైగా ఉన్న గురుకుల పాఠశాలలను కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత స్వరాష్ట్రంలో 1000కి పైగా అత్యాధునిక వసతులతో ,అద్భుతమైన భోజనాన్ని, ఉపాధ్యాయులను అందించినటువంటి ఘనత బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ది అని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలోనే ఇటు రైతాంగం, అటుయువత,నిరుద్యోగులు,యువత నిరుత్సాహంతో ఉన్నారని ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలు రాకుండా చూడాలని ఇది ఇలాగే కొనసాగితే అసెంబ్లీని ముట్టడిస్తామని బిఆర్ఎస్వి తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు సుశీల ఈశ్వరయ్య, బిఆర్ఎస్వి నాయకులు శేఖర్ గౌడ్, రవి, కేశవులు, శ్రీరాములు, శరత్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# బాల బాలికలు హక్కులపై అవగాహన కల్గి ఉండాలి

-డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య

నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 15 ప్రజా జ్యోతి

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీరామ్ఆర్య




**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 15** ప్రజా జ్యోతి రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం గురించి అవగాహన కల్పించడానికి లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో శాయిన్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అవగాహనసదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల-బాలికలు తప్పనిసరిగా పాఠశాలకు వచ్చి చదువుకోవాలి అన్నారు,ఫోన్ వాడకంలో అప్రమత్తంగా ఉండి ఫోన్లో వచ్చిన మెసేజ్ లకు గాని వీడియోలను గాని ఇతరులకు ఫార్వర్డ్ చేయడం గానీ వాటికి తిరిగి రిప్లై ఇవ్వడం గాని చేయరాదని అన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉండాలని తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉన్నత స్థితిని పొందాలన్నారు. ముఖ్యంగా మైనర్ బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులకు ఫోక్సో చట్టం అడ్డుకట్ట వేస్తుందని అమ్మాయిలు తమకు ఏ విధమైన సమస్యలు ఉన్న షీ టీం కు గాని, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కు గాని సమాచారం ఇవ్వాలని అన్నాడు. ఉచిత న్యాయ సహాయం కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్కు ఫోన్చేసి లబ్ధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ గౌడ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో మెనూ పాటించకుంటే చర్యలు తప్పవు

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో మెనూ పాటించాలని, మెనూ పాటించకుంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ఎస్.సి, ఎస్.టి., బి.సి, మైనార్టీ సంక్షేమ వసతి గృహాల సంక్షేమ అధికారులు, వార్డెన్ లు, గురుకుల పాఠశాలల ఆర్.సి. ఓ లు, డి.సి.ఓ లు, ప్రిన్సిపాల్ లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్లో ఉండే విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం ప్రభుత్వం జారీ చేసిన మెనూ ప్రకారం అందించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ హాస్టళ్లను తనిఖీ చేసినప్పుడు అక్కడ హాస్టల్ లో వార్డెన్లు అందుబాటులో ఉండాలని, అమ్మాయిలు ఉండే హాస్టల్లో ఒక వాచ్మెన్ ను మాత్రమే వదిలేసి వెళ్తున్నారని, పిల్లలకు ఎటువంటి స్నాక్స్ పెడుతున్నారని, సాంబార్లో మొత్తం నీళ్లే ఉంటున్నాయని పప్పు తక్కువ మొత్తంలో వినియోగిస్తున్నారని, స్టోర్ రూమ్ లో కూరగాయలు పప్పులు, పాలు ఇతర సామాగ్రి అందుబాటులో ఉండడం లేదని, అన్నం వండేటప్పుడు అందులో రాళ్ళు, దుమ్ము వంటివి ఏవైనా ఉంటే మంచిగా ఏరి చేయాలని, కొన్ని హాస్టల్లో అసలు మెనూ పాటించడం లేదని కలెక్టర్ అన్నారు. మీ ఇంట్లో మీ పిల్లలకి ఇలానే వండి వారికి తినిపిస్తారా అని కలెక్టర్ ప్రశ్నించారు. పేద త్వరగా వారు మధ్యతరగతి వారు హాస్టల్లో విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం అందించే బాధ్యత మనపై ఉందని దాన్ని సక్రమంగా నిర్వహించాలని లేకపోతే శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కలెక్టర్ వారిని హెచ్చరించారు. సరుకులు కూరగాయలు ఇతర వస్తువులు సప్లై చేసే సప్లయర్స్ మెనూ ప్రకారం అందించకపోతే ఇవ్వని వాటిని బిల్లులో కట్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఎంతమంది పిల్లలకి ఎంత మొత్తంలో వండాలో అంతా వండడానికి ఎన్ని కూరగాయలు, పప్పులు అవసరమైతే అంత మొత్తం లో వినియోగించాలని కలెక్టర్ హాస్టల్ అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనం కలెక్టర్ సురేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శంకరాచారి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్దన్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఇందిర, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వినీత్, గాని కలిసిన జ్యోతిరావు పూలే సంఘ నాయకులు

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)** నారాయణపేట ఎస్పీ కార్యాలయంలో నేడు జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ గారు, ఊట్కూర్ మండల అధ్యక్షులు ఉప్పరి నర్సింహులు, ఈ మధ్యనే కొత్తగా వచ్చినటువంటి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది . తర్వాత సంఘం పక్షాన వివిధ సమస్యలపై మెమోరండం ఇవ్వడం జరిగి



## తెలంగాణ రాజ్యాధికార పార్టీ తోనే బిసిలకు రాజ్యాధికారం

తెలంగాణ రాజ్యాధికార పార్టీ

వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న

- విద్య వైద్యానికి పెద్దపీట



**మహబూబ్ నగర్ అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** తెలంగాణ రాజ్యాధికార పార్టీ తోనే బిసిలకు రాజ్యాధికారం లభిస్తుందని, రాష్ట్రంలో భవిష్యత్తు అంతా బీసీలదే అని, రానున్న రోజులలో బీసీ ల రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ జెఏసి పనిచేస్తుందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఏనుగొండ లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో బీసీ జెఏసి ఆధ్వర్యంలో, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు శ్రీనివాస్ సాగర్, విశ్రాంత డిఇఓ విజయ్ కుమార్ లు ఏర్పాటు చేసిన సామాజిక తెలంగాణ కోసం జర్నలిస్టులు, మేధావులతో ప్రశ్నలు, జవాబులు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలంతా కలిసి నిలబడి కొట్లాడినప్పుడే తెలంగాణ బలంగా నిలుస్తుందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో బీసీలను మోసం చేయడం తప్ప కాంగ్రెస్ పార్టీ బీసీ లకు మేలు చేయదని ఆయన విమర్శించారు. ప్రసంగాలు, హామీ లు వాగ్దానాల కోసం కాకుండా, మన నిజమైన హక్కులు, ప్రాతినిధ్యం కోసం ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మేధావులు, వివిధ సంఘాల ప్రతినిధులు వేసిన ప్రశ్నలకు తీన్మార్ మల్లన్న సూటిగా సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్య రావ్, లక్ష్మణ్ గౌడ్, బెక్కెం జనార్దన్, సారంగి లక్ష్మి కాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు

జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 15** ప్రజా జ్యోతి పోలీసు అమరవీరుల సంస్మరణల సందర్భంగా ఈ నెల 21 న, విద్యార్థుల కోసం ఆన్లైన్ వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. ఈ పోటీలు తెలుగు, ఇంగ్లీష్, మరియు ఉర్దూ భాషల్లో నిర్వహిస్తామని, 6వ, తరగతి నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులందరు ఈ పోటీలలో పాల్గొనవచ్చని ఎస్పీ అన్నారు.డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు అనే అంశంపై వ్యాసం 500 పదాలలోపు ఉండాలి విద్యార్థులు తమ వ్యాసాన్ని అక్టోబర్ 31లోపు సమర్పించాలి. పేరు,విద్యార్హత వివరాలను నమోదు చేసి,వ్యాస ఫోటో లేదా అప్‌లోడ్ చేయాలని,ప్రతి భాష లో 1వ, 2వ, 3వ స్థానాల విజేతలకు బహుమతి ప్రదానంచేయడం జరుగుతుందని.ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్

: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**మహబూబ్ నగర్ అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్ సాధించినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయం నుండి వానాకాలం ధాన్యం కొనుగోళ్ల పై వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పౌర సరఫరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలోనే ఈ వానాకాలంలో అత్యధికంగా 148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలులోనూ సరికొత్త రికార్డ్ సాధించిందని, అధిక దిగుబడి, అధిక కొనుగోళ్ల నేపద్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలని ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకార్యాలు కలిపించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు ఏర్పాటు చేసుకున్న రవాణా వసతి పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రైతులు ఎక్కడ కుడా నిర్లక్ష్యం వహించకుండ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల కల్పన అంశంలో అత్యవసరం అనుకుంటే అదనపు ఖర్చులకు వెనకాడ వద్దని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు సత్వరమే నమోదు చేయాలని తెలిపారు. నమోదు అయిన కొనుగోళ్లకు 48 గంటలలో చెల్లింపులు చేస్తామని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ధాన్యం మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ అగ్రభాగంలో ఉందని స్పష్టం చేశారు. ఇది రైతుపక్ష పాత ప్రభుత్వమని, రైతులకు ఎక్కడ కుడా అసౌకర్యం కలుగ కుండా ఆయా జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరఆ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశామని తెలిపారు. గడిచిన యాసంగి ధాన్యం కొనుగోళ్లలో అధికారుల సమన్వయంతో సత్ఫలితలు సాధించామని, అధిక దిగుబడి దృష్ట ఈ వానాకాలం కొనుగోళ్లలోనూ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సత్వరం తనను, పౌరసరఫరాల కమిషనర్ ను సంప్రదించాలని అన్నారు. తాము 24 గంటలు అందుబాటులో ఉంటామని రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హెల్ప్ లైన్ నెంబర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్ర సరిహద్దుల్లో చెక్పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట తనిఖీలు నిర్వహించాలని తెలిపారు కొనుగోలు పర్యవేక్షణకు మండల ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. లక్షల మంది రైతుల జీవన ప్రమాణాలు ముడిపడి ఉన్న అంశం అని కొనుగోలు ప్రకృతిలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా సక్రమంగా కొనుగోలు జరిగేలా పర్యవేక్షణ నేను సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఏం.రవి నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, జిల్లా సహకార అధికారి శంకరా చారి, తూనికలు కొలతలు శాఖ అధికారి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# బస్సులను వెంటనే నడిపించాలని



నారాయణపేట జిల్లాలోని అన్ని గ్రామాలకు బస్సులను నిలిపి వేయడంతో బస్సు డిపో ఇన్చార్జ్ అయిన అలివేలు మేడంగారీతో వాగ్వాదానికి దిగిన విద్యార్థి సంఘాల నాయకులు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా కార్యదర్శి పవన్ మాట్లాడుతూ బస్సులను నిలిపివేయడం సరైనది కాదని దానివల్ల విద్యార్థులు చాలా ఇబ్బందికి గురవుతున్నారని దాదాపు తమా గ్రామాల నుండి 2,3 కిలోమీటర్లు నడిచి ఆటోలకు వస్తున్నారని అన్నారు. కి లాభాల కోసం మాత్రమే ఆలోచించకుండా జిల్లా కేంద్రంలోకి చదువుకోవడం కోసం వస్తున్న విద్యార్థుల గురించి కూడా ఆలోచించాలని అన్నారు. ఒకపక్క విద్యారంగంలో ప్రభుత్వ రంగం వెనుక పడుతూ ఉంటే దానికి ముఖ్య కారణం ఆయా గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం సరే లేనందువలన చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపేస్తున్నారని అన్నారు. ఉన్న గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సులను టైంకి నడిపించకపోవడం అలాగే ఎప్పుడు పడితే అప్పుడు నిలిపివేయడం వల్ల విద్యార్థులు పై చదువుల కోసం నారాయణపేట జిల్లా కేంద్రానికి రావడంలో ఇబ్బందికి గురవుతున్నారు దీని ప్రతిసారి ఆర్టిసి డిపో అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకుండా విద్యార్థులతో ఆటలాడుతున్నారు అని అన్నారు. ఇప్పుడు కూడా ఆర్టీసీ బస్సులను నిలవడంతో వారు వాగ్వాదనికి దిగారు. అలాగే నిలిపి వేసిన ఆర్టీసీ బస్సులను వెంటనే నడిపించాలని అన్నారు. ఒకవేళ లేనిచో అన్ని గ్రామాల్లోనీ విద్యార్థులతో కలిసి ఆర్టీసీ డిపో ముందు అలాగే రోడ్ల పైన ధర్నాలు చేపడతామని అలాగే ఆర్టీసీ బస్సులను అన్నిటిని నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మహేష్, జిల్లా అధ్యక్షుడు భాను, జిల్లా నాయకులు సురేష్ తో పాటు నాయకులు కార్తీక్,సురేష్, అనిల్ తో పాటు మిగతా నాయకులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా పోలీస్

**అధిక శబ్దం వచ్చే విధంగా సైలెన్సర్ ఉపయోగించి, విన్యాసాలు చేస్తు రాష్ డ్రైవింగ్ చేస్తున్న బైక్ సీజ్ వెంకటేశ్వర్లు**



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)** ఆరుబయట (ఓపెన్ డ్రింకింగ్) మద్యం సేవిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు. నారాయణపేట జిల్లా కేంద్రంలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో టౌన్ లో మోనప్ప గుట్ట ఏరియాలో పబ్లిక్ ప్రదేశాల్లో ఓపెన్ డ్రింకింగ్ చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా టౌన్ లో బైక్ లను రాష్ గా నడుపుతూ శబ్ద కాలుష్యాన్ని కలిగించేలా సైలెన్సర్ లేకుండా లేదా ప్రత్యేక సైలెన్సర్ మార్పు చేసి శబ్ద కాలుష్యం చేస్తున్న వాహనాన్ని పట్టుకొని సీజ్ చేసి, కేసు నమోదు చేసి కోర్టులో సబ్మిట్ చేయడం జరిగిందని తెలిపారు. ఓపెన్ డ్రింకింగ్ పై సున్నా సహన విధానానికి అనుగుణంగా కేసుల నమోదు. శబ్ద/సైలెన్సర్ కాలుష్యంపై తగిన నేర రహిత చర్యలు, వాహనం స్వాధీనం చేయటం. రహదారి భద్రత, పౌరుల ఆరోగ్యం మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసమే ఈ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ గారు తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కు సమాచారం ఇవ్వలని గారు తెలిపారు.

## అబ్దుల్ కలాం స్పూర్తి దేశానికి ఆదర్శం



**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 15ప్రజా జ్యోతి** క్షిపణి పితామహుడు,భావితరాలకు మార్గదర్శి, భారతరత్న ఏపీజే అబ్దుల్కలాం స్పూర్తి దేశానికే ఆదర్శమని ప్రధానోపాధ్యాయురాలు లత అన్నారు.బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటున్న భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్బంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి ప్రధానోపాధ్యాయురాలు లత పూలమాలవేసి నివాళులు అర్పించి డాక్టర్ అబ్దుల్ కలాం శాస్త్రవేత్తగా రాష్ట్రపతిగా దేశానికి అందించిన సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయురాలు లత మాట్లాడుతూ శాస్త్రవేత్తగా మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, భారత అంతరిక్ష పరిశోధనలో ఎంతో కృషి చేశారని,ప్రజల రాష్ట్రపతిగా పేరుపొందారని భారత అత్యున్నత పురస్కారం భారతరత్నను పొందడం జరిగిందని, రాష్ట్రపతి పదవి అనంతరం విద్యార్థులకు బోధించడానికి కళాశాలకు వెళ్లడం జరిగిందని, ఆయనను స్పూర్తిగా తీసుకొని ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు నాగరాజ్ ప్రధాన కార్యదర్శి కృష్ణా రెడ్డి, జహీరుద్దీన్, సత్యనారాయణ, గోపాల్ రెడ్డి, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.